# నినాదం

నిఖార్సైన జర్నలిజం

బుధవారం 12 ఫిబ్రవరి 2025 | తెలంగాణ ప్రాంతీయం | పేజీలు 8


## విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలి



2



### గిరిజన గ్రామాల్లో..

# సందడే సందడి

## నేడే చారిత్రాత్మక సమ్మక్క, సారలమ్మ మినీ జాతర ప్రారంభం

**మణుగూరు, ఫిబ్రవరి 11( నినాదం న్యూస్):** ఉత్తర తెలంగాణ గిరిజనుల ఆరాధ్య దైవం కుల ఇలవేల్పు వారి కొంగు బంగారం మేడారం సమ్మక్క సారక్క మినీ జాతర సంబరాలు నేటి నుండే ప్రారంభం అవుతున్నాయి. మినీ జాతర్ని పురస్కరించుకొని మణుగూరు మండలంలో తో గూడెం గ్రామంలో వెలసిన సమ్మక్క సారక్క దేవాలయాన్ని అంగరంగ వైభవంగా రంగురంగుల కాంతుల దీపాలతో అలంకరించారు. అలాగే కరకగూడెం మండలంలో చిరు మల్ల గ్రామంలో వెలసిన సమ్మక్క సారక్క జాతర పనులను ప్రారంభించారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసేందుకు మణుగూరు డిఎస్పి రవీంద్రరెడ్డి చిరు మల్ల జాతర ని సందర్శించి అక్కడ పూజారితో మంతనాలు జరిపారు. మేడారం సమ్మక్క జాతర ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాయి. వన దేవతలను దర్శించుకునేందుకు అనేక రాష్ట్రాల నుంచి వేల మంది భక్తులు సందర్శిస్తారు. మేడారానికి ఇంతటి ప్రాచుర్యం ఎందుకు దక్కిందంటే. వన దేవతలుగా కొలిచే సమ్మక్క సారలమ్మలు ఎవరు? జంపన్న వాగు ప్రాముఖ్యత ఏమిటి? ఈ జాతరను ఇంత వైభోగంగా ఎందుకు నిర్వహిస్తున్నారు అనేదానిపై నివృత్తి చేయడం జరుగుతుంది. మేడారం సమ్మక్క సారక్కలను

మిగతా2లో

### చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పై దాడి

# దురదృష్టకరం

### జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీత మహేందర్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇంచార్జీ భీమ్ భరత్ పరామర్శ



**చేవెళ్ల, ఫిబ్రవరి11(నినాదం న్యూస్):** చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్‌పై దాడి దురదృష్టకరమని జిల్లా చైర్పర్సన్ శ్రీ పట్నం సునీత మహేందర్ రెడ్డి, చేవెళ్ల అసెంబ్లీ ఇన్చార్జ్ బీమ్ భరత్ అన్నారు. రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం మొయినాబాద్ మండలం చిలుకూరు బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ ను  పై జరిగిన దాడిపట్ల  జడ్పీ చైర్ పర్సన్ శ్రీ పట్నం సునీత మహేందర్ రెడ్డి గారితో చేవెళ్ళ అసెంబ్లీ ఇంచార్జీ పామేన భీమ్ భరత్ పారమర్శించారు. ఈ సందర్భంగా వారు ఇది అత్యంత దుర్మార్గమైన చర్య. అని దాడి చేసిన వారు ఎంతటి వారైనా వదిలేది లేదు కఠినంగా శిక్ష పడేలా చూస్తాం అన్నారు. హిందు ధర్మ పరిరక్షణ కోసం పాటుపడే వ్యక్తి రంగరాజన్ అని

మిగతా2లో

### పంచాయతీ ప్రలోభాలు

# షురూ..

- పల్లెల్లో మొదలైన స్థానిక పోరు...
- నోటిఫికేషన్ వస్తుందనే ప్రచారం
- ఆశావహుల్లో పెరిగిన జోరు....
- ఏకగ్రీవాల కోసం పైసలు
- గెలిపిస్తే రూ.కోటి...అంటూ ఆఫర్...
- కుల సంఘాలతో మీటింగులు...




కోదాడ, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్): తెలంగాణలో స్థానిక సమరం దిశగా సర్కారు అడుగులు వేస్తోన్న క్రమంలో పల్లెల్లో కొత్త సందడి నెలకొన్నది. దాదాపుగా పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ త్వరలోనే వస్తుందన్న ప్రచారం నేపథ్యంలో ప్రలోభాల పర్వం మొదలైంది. నిజానికి సర్పంచ్. ఎంపీటీసీలు, జడ్పీటీసీల పదవీకాలం ముగిసి చాలాకాలం అవుతుంది. కాంగ్రెస్ అధికారం లోకి వచ్చాక... వరుసగా సంక్షేమ పథకాల అమలు, రాష్ట్రంలో అభివృద్ధి పురోగతి, ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టడంపైనే ఫోకస్ చేసి.. ఎన్నికల అంశాన్ని పక్కకు పెట్టింది. ఇటీవల స్థానిక సమరం వైపు అడుగులు పడుతుం డటంతో పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే ఆశావహుల్లో కొత్త ఉత్సాహం మొదలైంది. ప్రభుత్వం శాంతి భద్రతల సమస్య లేకుండా గ్రామాలన్నీ ఐక్యంగా పనిచేయాలనే సంకల్పంతో ఏకగ్రీవాల కోసం ప్రయత్నించాలని సూచిస్తే.. ఆశావహులు మాత్రం ప్రలోభాలకు దిగడం చర్చనీయాంశంగా మారింది.

గ్రామాల్లో పండుగ వాతావరణం..

పల్లెల్లో ఐదేండ్ల పండుగ వాతావరణం కన్పిస్తున్నది. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆశావహుల సంఖ్య భారీగానే ఉన్నది. సర్పంచ్ పదవి కోసం భారీగా ఖర్చు చేసేందుకు రెడీ అయ్యారు. డబ్బెంత ఎక్కువ పంచితే అంత ఈజీగా గెలుస్తామనే ఆలోచనలో

మిగతా2లో



## పీహెచ్‌సీని సందర్శించిన జిల్లా వైద్యాధికారి

- అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్న అర్‌ఎంపీ మెడికల్ షాప్ సీజ్

**దమ్మపేట, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ భాస్కర్ నాయక్ మరియు ప్రోగ్రాం ఆఫీసర్ చైల్డ్ హెల్త్ అండ్ ఇమ్యూనిజెషన్ అధికారి డాక్టర్ బాలాజీ తో కలిసి మంగళవారం సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ దిశలో వైద్యాధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మండలంలో ఉన్న పలు హాస్పిటల్స్, రక్తపరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ క్రమంలో మందలపల్లి క్రాస్ రోడ్ వద్ద శ్రీ విజయసాయి మెడికల్ షాప్ నందు అర్‌ఎంపీ గా ప్రాక్టీస్ చేస్తూ రోగులకు హైయర్ యాంటీ బయాటిక్స్, స్టెరాయిడ్ ఇంజక్షన్లను గుర్తించి మెడికల్ షాప్ సీజ్ చేశారు. అర్‌ఎంపీ వైద్యులు స్థాయిని మించి వైద్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు మండల వైద్యధికారి డాక్టర్ మణిదీప్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పై దాడి దురదృష్టకరం




**(మొదటిపేజీ తరువాయి..)**
అన్నారు. రాముని పేరుతో ఇలాంటి దాడులు చేయడాన్ని ఖండించారు.మరియు వీరితో పాటుగా పాల్గొన్న ఆయా గ్రామ మాజీ సర్పంచ్ భద్రప్ప బాకారం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి మండల సీనియర్ నాయకులు కేబుల్ రాజు షాబాద్ మండల దామర్ల పల్లీ గ్రామ మాజీ సర్పంచ్ బర్ల యాదయ్య , సీనియర్ నాయకులు శుభాష్ , తదితర ఆలయ అర్చకులు, పండితులు నిర్వాహకులు పరిసర గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన గ్రామాల్లో సందడే సందడి

**(మొదటిపేజీ తరువాయి..)**
వనదేవతలుగా కొలిచేందుకు బలమైన కారణాలు విశ్లేషిస్తే, ఓ కథ ప్రాచుర్యంలో ఉంది పూర్వం కోయదొరలు కరకగూడెం మండలం చిరు మల్ల అటవీ ప్రాంతంలో వేట కోసం అడవికి వెళ్లారు. అక్కడ పులులు సంచరించే ప్రాంతంలో చిన్న పిల్లగా ఏడుపులు వినిపించాయి.అప్పటి కోయరాజు చందా మేడ రాజు ఆ చిన్న పిల్లను పెంచి పెద్ద చేసి ఆమెకు మాగ శుద్ధ పౌర్ణమి నాడు ఆ పాపకు సమ్మక్కనే నామకరణం చేయడం జరిగింది. క్రీస్తు శకం 1260 నుంచి 1320 కాలం అంటే కాకతీయుల కాలం %వా%ఏలుబడి సాగింది. ఇప్పటి జగిత్యాల జిల్లా ప్రాంతం కొలివాసన గిరిజన దొర మేడరాజు పాలిస్తూ ఉండేవాడు. తన మేనల్లుడు మేడారం పాలకుడైన పగిడిత రాజుకు సమ్మక్క ను ఇచ్చి వివాహం జరిపించారు. వారి దంపతులకు సార్లమ్మ నాగులమ్మ జంపన్న అనే ముగ్గురు సంతానం కలిగారు. మేడారాన్ని పాలిస్తున్న పగిడిత రాజులు కాకతీయుల సామంతుడు రాజు అయిన ప్రతాపరుద్రుడు పరిపాలిస్తూ ఉండేవాడు. ఆ కాలంలో వర్షాలు లేక కరువు కాటకాలతో మేడారం ప్రాంతంలో ఉండే గిరిజనులు కాకతీయులకు కప్పం కట్టడం శిస్తు కట్టకుండా ఉన్నారు. ఈ పరిస్థితిని గమనించి పగిడిత రాజులు గిరిజనులు అందరికీ కప్పం కట్టాల్సిన అవసరం లేదని విప్లవ భావాలను నూరిపోస్తూ తిరుగుబాటుకి కారకుడయ్యాడు. పరిస్థితిని గమనించిన ప్రతాపరుద్దుడు పగిడిత రాజు పై యుద్ధం ప్రకటించారు ఇది గమనించిన గిరిజనులు సామంత రాజు చక్రవర్తి అయిన ప్రతాపరుద్ధుడు సైన్యంపై తిరుగుబాటు ప్రకటించారు. మాగ శుద్ధ పౌర్ణమి రోజున మేడారం పైకి కాకతీయుల సైన్యం దండెత్తింది. ఇప్పటి లక్కవరం సరస్సు వద్ద ఇరు వర్గాల మధ్య యుద్ధం హెూరాహెూరీగా నడిచింది. ఈ యుద్ధంలో పగిడిత రాజులు సార్లమ్మ నాగులమ్మ జంపన్న గోవిందరాజులు వీరోచితంగా పోరాటం చేశారు. కానీ కాకతీయుల సైన్యం ధాటికి తట్టుకోలేక పగిడిత రాజులు సార్లమ్మ నాగులమ్మ గోవిందరాజులు యుద్ధంలో మృతి చెందారు. యుద్ధం నుంచి తప్పించుకున్న జంపన్న తన అయినవారి మరణ వార్తను తెలుసుకొని మేడారం సమీపంలో ఉన్న సంపంగి వాగులో దూకి జంపన్న ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పటినుంచి ఆ వాగు సంపన్న వాగు జంపన్న వాగుగా నామకరణం చేశారు. తన కుటుంబ సభ్యులు అంతా మరణించినట్లు వార్త విన్న సమ్మక్క కాకతీయుల సైన్యంతో వీరోచితంగా పోరాటం చేసింది. యుద్ధంలో సమ్మక్క వీర వత్వాన్ని చూసి ప్రతాపరుద్రుడు ఆశ్చర్యపోయాడు. కాకతీయుల సైన్యంలో ఒకడు దొంగ చాటున బల్లెంతో సమ్మక్క ను వెన్నుపోటు పొడిచాడు. ఈ గాయంతో సమ్మక్క అక్కడి నుంచి వెళ్లిపోయి చిలకలగుట్ట ప్రాంతానికి వెళ్లి ఆమె అదృశ్యం అయిపోయింది. ఆ తర్వాత చెట్టు కింద పుట్ట దగ్గర ఒక కుంకుమ భరణి కనిపించింది. విషయం తెలుసుకున్న కాకతీయుల సామంతుడు ప్రతాపరుద్రుడు ఆశ్చర్యానికి గురై నాడు. ఆ తర్వాత ప్రతాపరుద్రుడు తన తప్పు తాను తెలుసుకొని సమ్మక్కకు భక్తుడిగా మారిపోయి గిరిజనులకు కప్పం రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశాడు. సమ్మక్క తల్లి భక్తి భావాలకు అనుగుణంగా ప్రతి రెండేళ్ళకు ఒకసారి మేడారం ప్రాంతంలో గిరిజన జాతర జరుపుకోవాలని సామంతుడైన కాకతీయ రాజు ఆదేశాలు జారీ చేశాడు. ఈ విధంగా సమ్మక్క తల్లి కుంకుమ భరిణలో ప్రత్యక్షమై అదృశ్యమైనట్లుగా గిరిజనులు విశ్వసిస్తారు. జాతర సమయంలో చిలకలగుట్ట నుంచి తల్లి సమ్మక్కను పూజార్లు కుంకుమ భరణి నుంచి తరలించి జాతర నిర్వహిస్తారు. ఆ తర్వాత సమ్మక్క సార్లమ్మలను చిలుకల గుట్టలకు తరలించి రాతి గుహల్లో దాచి ఉంచుతారు. అప్పటినుంచి గిరిజనుల ఆరాధ్య దైవం ఇలవేల్పు గా సమ్మక్క సారక్కను చిరస్థాయిగా నిలిచిపోవడం జరిగింది.

# పంచాయతీ ప్రలోభాలు షురూ..

**(మొదటిపేజీ తరువాయి..)**
కొందరు ఆశావహులు ఉన్నారు.ఇంకొంత మంది ఆశావహులు మాత్రం డబ్బులు కాదు, ప్రజలకు సేవ చేస్తామనే దృక్పథంతో ప్రజల్లోకి వెళ్లేందుకు ట్రై చేస్తున్నారు. డబ్బులున్న నేతలు మాత్రం బహిరంగంగానే మమ్మల్నిగెలిపిస్తేరూ. కోట్లు ఇస్తామంటూ ప్రకటిస్తున్నారు. కొందరు గుడి కట్టిస్తామంటే, ఇంకొందరు ఓటుకు రూ.5 వేల నుంచి రూ.20వేల వరకు ఇస్తామంటూ ప్రలోభాల పర్వానికి తెరలేపారు. కొన్ని గ్రామా ల్లోనైతే ఏకంగా ఏకగ్రీవం కోసం వేలంపాట పెట్టేయోచనకు ప్రయత్నాలు జరుగుతుండటం కొసమెరుపు. కొన్నిచోట్ల కుల సంఘాలతో మీటింగ్లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. తప్పనిసరిగా నాకు మద్దతు ఇవ్వాలంటూ కోరుతున్నారు. నోటిఫికేషన్ రానున్న నేపథ్యంలో గ్రామాల్లో రోజుకో కొత్త అభ్యర్థి ముందుకొచ్చి.. ప్రజల్లో చర్చనీయాంశం అవుతున్నారు. ఈ క్రమంలో పల్లె రాజకీయాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. పల్లెల్లో ఎక్కడా చూసినా ఫలానా పార్టీనుంచి ఫలానా అభ్యర్థి పోటీకి దిగు తున్నారంటూ ఊహాగానాలు మొదలయ్యాయి.

**గరిడేపల్లిలో రూ.కోటి ఆఫర్.. అనంతగిరి మండలంలో ఎకరం పొలం ఆఫర్...**

ఉమ్మడి నల్లగొండ జిల్లా హుజూర్ నగర్ ని యోజకవర్గం గరిడేపల్లి మండలం గారకుం టతండాలో ఓ ఆశావహ అభ్యర్థి సంచలన ఆఫర్ ప్రకటించారు. ఈ వీడియో కాస్త సోషల్ మీడియాలో వైరల్ కావడంతో చర్చనీయాంశ మైంది. గ్రామానికి చెందిన గగులోతు రవి ఎన్ని కల నోటిఫికేషన్ రాకముందే సరికొత్త నినాద మెత్తాడు. ఓటు వేయండి. కోటి గెలుచుకోండి అంటూ సూపర్ ఆఫర్ ఇచ్చాడు. ఆ డబ్బుతో గ్రామంలో గుడి నిర్మాణం, ఇతర అభివృద్ధికి ఖర్చు చేస్తానని ప్రకటించాడు. అంతేకాదు ఈ ఆఫర్ నచ్చకపోతే.. ఓటుకు రూ.20 వేలు ఇస్తా ప్రామిస్ అంటూ హామీ ఇచ్చాడు. కాగా రవి వ్యవహారం గ్రామస్తులను ఆశ్చర్యపరుస్తుండ గా, అధికారులకు, ప్రజాప్రతినిధులకు మాత్రం ఆగ్రహం తెప్పిస్తున్నది. ప్రజలను ప్రలోభాలకు గురిచేయడం చట్టవిరుద్ధం అంటూ మరికొంత మంది కామెంట్లు చేస్తున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం వాయిల సింగారం గ్రామానికి చెందిన ఓ వ్యక్తి ఏకగ్రీవంగా సర్పంచ్ గా అవకాశం ఇస్తే గ్రామ అభివృద్ధి కోసం 30 లక్షల విలువగల ఎకరం పొలం రాసి ఇస్తానని గతంలోనే ప్రకటించారు. ఇలా అన్నిచోట్ల హామీలు, సమావేశాలు, జోరుగా కొనసాగుతున్నాయి.

**ఏకగ్రీవాలకు' ఎన్నికల సంఘం చెక్!**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం అభ్యర్థులకు షాక్ ఇవ్వనుంది. ఏకగ్రీవాలు లేకుండా ఒక్క నామినేషన్ నమోదైనా 'నోటా'ను రెండో పోటీదారుగా పేర్కొంటూ ఎన్నిక నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తోంది. ఈ విధానం హరియాణా,లో అమల్లో ఉంది. దీనిపై ఈనెల 12న రాజకీయ పార్టీలతో చర్చించనుంది. అయితే రాజకీయ పార్టీలు అంగీకరించినా.. ప్రభుత్వం అంగీకరిస్తుందో లేదో వేచిచూడాలి.

# విద్యా రంగానికి 15% నిధులు కేటాయించాలి

- డీటీఎఫ్ మండల కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక
- అధ్యక్ష, కార్యదర్శులుగా రవీందర్, నవీన్
- డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి



**భీమదేవరపల్లి ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో మంగళవారం రోజున డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ భీమదేవరపల్లి మండల శాఖ సర్వ సభ్య సమావేశం మండల శాఖ అధ్యక్షులు దాసరి రవీందర్ అధ్యక్షతన ముల్కనూరు బాయ్స్ హైస్కూల్లో జరిగింది.ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి బత్తుల అశోక్ కుమార్ కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టగా సభ్యులు చర్చించి ఆమోదించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన డిటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి అటుకుల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం లాగే ప్రస్తుత ప్రభుత్వం కూడా విద్యారంగాన్ని తీవ్ర నిర్లక్ష్యం చేస్తున్నదని బడ్జెట్లో 15% నిధులు కేటాయిస్తామని ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినప్పటికీ గత సంవత్సరం విద్యారంగానికి కేవలం 7.3% నిధులు మాత్రమే కేటాయించిందని ఈ సంవత్సరం బడ్జెట్లో కనీసం 15% విద్యారంగానికి నిధులు కేటాయించాలని కోరారు. ఉద్యోగుల పిఆర్సి నివేదికను కమిషన్ నుండి వెంటనే తెప్పించుకొని 01.07.2023 నుండి అమలు చేయాలని, పెండింగ్ డి.ఎ లు విడుదల చేయాలని, సర్వీస్ రూల్స్ సమస్య పరిష్కరించి అర్హులైన ఉపాధ్యాయులకు పర్యవేక్షక పోస్టుల పదోన్నతులు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న డిటిఎఫ్ సీనియర్ నాయకులు నోముల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుంటేనే సమాజానికి మేలుజరుగుతుందని,తద్వారా బడుగు బలహీన వర్గాల పిల్లలకున్యాయంజరుగుతుందని అన్నారు.ఉపాధ్యాయులు కూడా అంకిత భావంతో పనిచేసి పాఠశాలల పరిరక్షణకు కృషి చేయాలని కోరారు.అనంతరం డి టి ఎఫ్ భీమదేవరపల్లి మండల శాఖ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.అధ్యక్షులుగా దాసరి రవీందర్( ముల్కనూర్), ప్రధాన కార్యదర్శిగా మాడుగుల నవీన్ కుమార్(గట్ల



నర్సింగాపూర్) ఉపాధ్యక్షులుగా పి .శ్రీకాంత్ (భీమదేవరపల్లి) ,జె.స్వప్న(కొత్తకొండ),కార్యదర్శులుగా బి. ప్రేమ్ కుమార్(ధర్మారం) కె. రాజ్ కుమార్(వంగర) సిహెచ్ కిరణ్(కొత్తకొండ)జిల్లా కౌన్సిలర్లుగా ఏ శ్రీనివాస్ రెడ్డి(గట్ల నరసింగాపూర్ )సునీతాదేవి(రత్నగిరి) డాక్టర్ ఎ .కిషన్(మల్లారం) గొర్రె చిరంజీవి(వంగర) ఆడిట్ కమిటీ కన్వీనర్ బి. అశోక్ కుమార్(గట్ల నరసింగపూర్)సభ్యులుగా జె. ప్రవళిక(గాంధీ నగర్) ఎం. కమలాకర్(మల్లారం) లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికకు ఎన్నికల అధికారిగా నోముల శ్రీనివాస్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా అటుకుల శ్రీనివాస్ రెడ్డిలు వ్యవహరించడం జరిగింది.

# స్థానిక ఎన్నికలకు అధికారులు సన్నద్ధం







**ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు ట్రైనింగ్**

**భీమదేవరపల్లి ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల కొరకు ప్రభుత్వ యంత్రాంగం సిద్ధమవుతుంది. హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం లో మంగళవారం రోజు స్థానిక సంస్థల ఎన్నికల కొరకు మండలంలోని గట్ల నర్సింగాపూర్ రైతు వేదికలో ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు జిల్లా ట్రైనింగ్ అధికారి సుధాకర్ రెడ్డి ఒకరోజు ట్రైనింగ్ నిర్వహించారు. బుధవారం జిల్లా కేంద్రంలో, గురువారం మండలంలో ఈ శిక్షణ కార్యక్రమం ఉంటుందని ఎంపీడీవో తెలిపారు. ఇప్పటికే గ్రామాల్లో సర్పంచ్, వార్డ్ మెంబర్ ల ఎన్నికల కొరకు ఆశవాహ అభ్యర్థులు ముందస్తు కసరత్తులు చేసుకుంటూ గ్రామాల్లో ఎన్నికల వాతావరణాన్ని తీసుకు వస్తున్న తరుణంలో రిటర్నింగ్ ఆఫీసర్లకు ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది. దీంతో స్థానిక ఎన్నికలకు ఎప్పుడైనా నోటిఫికేషన్ రావచ్చని అభ్యర్థులు సిద్ధమవుతున్నారు. ఈ ఒకరోజు శిక్షణ కార్యక్రమానికి జిల్లా శిక్షణ అధికారి సుధాకర్ రెడ్డి తో పాటు మండల అభివృద్ధి అధికారి వీరేశం పాల్గొని ఎన్నికలకు సంబంధించిన వ్యవహారాలలో ఏ విధంగా వ్యవహరించాలి అనేదానిపై పూర్తిస్థాయి శిక్షణ అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సునీత రాణి డి ఎల్ పి ఓ గంగాభవాని , రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్న్ అధికారులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

**నోటీస్ బోర్డ్ పై పోలింగ్ స్టేషన్ లో డ్రాఫ్ట్ జాబితా** మరోవైపు ఎంపీటీసీల పోలింగ్ స్టేషన్ ల కొరకు డ్రాఫ్ట్ లిస్టును ఎంపీడీవో కార్యాలయం నోటీసు బోర్డుపై మంగళవారం భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం పెట్టడం జరిగింది. ఈనెల 15న ఫైనల్ పోలింగ్ స్టేషన్ లో జాబితాను ఉన్నత అధికారుల ఆమోదంతో నోటీసు బోర్డుపై పెట్టుకున్నట్టు ఆయన తెలిపారు.

## పీడీఎస్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**- ఎస్పీ డీవీ శ్రీనివాసరావు**

**నినాదం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో :** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ టీ పోలీస్ స్టేషన్ పరిధిలో భారీ మొత్తంలో అక్రమంగా తరలిస్తున్న పిడిఎస్ బియ్యం పట్టుకున్నట్లు జిల్లా ఎస్పీ డివి శ్రీనివాసరావు ఐపిఎస్ ప్రెస్ మీట్ లో తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం సిర్పూర్-టి పోలీస్ స్టేషన్ ఎస్ హెచ్ ఓ కమలాకర్ హుడికిలీ చెక్ పోస్ట్ ప్రాంతంలో తనిఖీ చేస్తున్న క్రమంలో ఏపీ15 ఎక్స్ 5962, టిఎస్ 01 యుబి 4765, ఏపీ 01 వై 2188 వాహనాల్లో 208 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని పట్టుకున్నారు. కాగజ్నగర్ పట్టణానికి చెందిన ఎం.డి రజాక్ రెహమాన్ కి చెందిన రెండు వాహనాలను మరియు ఎస్.డి అరిఫ్ కి చెందిన ఒక వాహనంగా గుర్తించారు.పట్టుకున్న పిడిఎస్ బియ్యాన్ని మహారాష్ట్రలోని వీరూర్ గ్రామానికి చెందిన ఉప్పరె సంతోష్ కి సరఫరా చేస్తున్నారని విచారణలో తేలిందన్నారు. పంచనామ నిర్వహిస్తున్న క్రమంలో కొన్ని బియ్యం బస్తాలు డైరెక్ట్ గా తెలంగాణ ప్రభుత్వంచే రాయితీపై పంచుతున్న రేషన్ డీలర్ షాపులో నుండి వచ్చినట్టుగా నిర్ధారణ కావడంతో రేషన్ డీలర్లు పరోక్షంగా పిడిఎస్ అక్రమ బియ్యం తరలింపులో పాలుపంచుకున్నట్లు నిర్ధారణ అయిందని తెలిపారు. దీనిపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి తగు చర్యలు తీసుకుంటామని ఎస్పీ డివి శ్రీనివాసరావు తెలిపారు./



## బిల్ట్ ప్రధాన గేటు ముందు ఆత్మహత్యలు చేసుకుంటాం

**మంగపేట, ఫిబ్రవరి 11 ( నినాదం ) :** కార్మికులకు చెల్లించవలసిన బకాయిల విషయంలో బిల్ట్ యాజమాన్యం స్పందించే వరకు ఐ టి సి యాజమాన్యం ఎలాంటి నిర్ణయాలు తీసుకోవద్దని, అలా కాదని కార్మికుల అభిమతానికి వ్యతిరేకంగా ఏవైనా నిర్ణయాలు తీసుకుంటే బిల్ట్ ప్రధాన గేటు ముందు కుటుంబాలతో సహా ఆత్మహత్యలు చేసుకుంటామని బిల్ట్ కార్మికులు ఐటీసీ యాజమాన్యాన్ని హెచ్చరించారు. మండలంలోని కమలాపురం గ్రామంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కార్మికులు బత్తుల వెంకటనారాయణ, గూడ యాదగిరి, గుల్లగట్టు విజయ రావు తదితరులు మాట్లాడుతూ కర్మాగారాన్ని మూసివేసి యాజమాన్యం కార్మికులను కోలుకోలేని దెబ్బ కొట్టడమే గాక జేఏసీ నాయకులతో కుమ్మక్కై న్యాయంగా దక్కవలసిన గ్రాడ్యుటీ, బకాయి జీతాలను రాకుండా అడ్డుకుంటుందని ఆరోపించారు. కార్మికులకు దక్కవలసిన లక్షల రూపాయలను జేఏసీ



నాయకులు యాజమాన్యం కలిసి పంచుకుని తీరని అన్యాయం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కార్మికులకు న్యాయం చేయాలని ఆ నాయకుల చుట్టూ కాళ్లు చెప్పులు అరిగేలా తిరిగినా పట్టించుకోలేదని, ప్రస్తుతం కాంగ్రెస్ పాలనలో కూడా పరిస్థితి అలాగే ఉందని వాపోయారు. జేఏసీ నాయకులైన రామచందర్, రవి మూర్తి, బిల్ట్ డీజీఎంగా పనిచేసిన కేశవరెడ్డిలు కోర్టులో కేసులు వేసిన కార్మికులను రాజకీయంగా బెదిరించో కార్మికుల తరపున వాదించే లాయర్లను డబ్బులతోనే కొనో తమకు న్యాయం దక్కకుండా చేస్తున్నారని అన్నారు. బిల్ట యాజమాన్యం తరఫున కార్మికుల శ్రమతో కొన్న భూములు అమ్ముకుని సొమ్ము చేసుకున్న జేఏసీ నాయకులను అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. కర్మాగారానికి సంబంధించిన హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీలో రెండు కోట్ల కుంభకోణం జరిగిందని ఎస్బిఐలో కార్మికుల సంక్షేమం కోసం ఉన్న నిధులను కార్మికులకు అందేలా చేయాలని కోరారు. ఉద్యోగ విరమణ చేసిన కార్మికులతో పాటు రాజీనామా చేసిన కార్మికులకు ఇంకా పదవీకాలం ఉన్న కార్మికులకు గ్రాడ్యువిటీ, పిఎఫ్ వంటి నిధులను యాజమాన్యం పూర్తిస్థాయిలో చెల్లించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రస్తుతం పిన్ క్విస్ట్ ఆధీనంలో ఉన్న కర్మాగార స్థలాన్ని ఐటిసి యాజమాన్యం కొనుగోలు చేస్తున్నట్లు సమాచారం ఉందని అయితే బిల్ట యాజమాన్యం తమకు చేయవలసిన సెటిల్మెంట్లను బకాయిలను చెల్లించిన తర్వాతే కొనుగోలు విషయంలో ఐటీసీ యాజమాన్యం నిర్ణయాలు తీసుకోవాలని కోరారు లేని పక్షంలో బిల్ట్ ప్రధాన గేటు ముందు తమ కుటుంబాలతో సహా ఆత్మహత్య చేసుకుంటా మని వారు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కార్మికులు పంజాల సత్యనారాయణ, లింగంపల్లి శ్రీనివాసరావు,రాగటి బుచ్చయ్య, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదంలో రెండు చేతులు కోల్పోయిన మహిళ..
# 13ఏళ్లకు కొత్త జీవితాన్ని ప్రసాదించిన వైద్యులు!

పీహెచ్‌డీ స్కాలర్ స్టూడెంట్ ఒక ప్రమాదంలో తన రెండు చేతులను కోల్పోయింది. 13ఏళ్ల తర్వాత మళ్ళీ సాధారణ జీవితం గడపగలనని ఎప్పుడూ అనుకోలేదు. కానీ వైద్యులు అద్భుతం చేశారు. ఆమెకు చేతులను మార్పిడి చేయడం ద్వారా కొత్త జీవితాన్ని ఇచ్చారు. తన చేతి మార్పిడికి సహాయం చేసిన రిటైర్డ్ ఆర్మీ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఎయిమ్స్ రిషికేశ్‌కు చెందిన పీహెచ్‌డీ స్కాలర్ మహిళ దాదాపు 13 సంవత్సరాల తర్వాత ఒక విధంగా కొత్త జీవితాన్ని పొందారు. 2013లో 38 ఏళ్ల ట్వింకిల్ డోగ్రా విద్యుత్ ప్రమాదానికి గురైంది. మీరట్, ఢిల్లీలో సుదీర్ఘ చికిత్స తర్వాత, ఆమె రెండు చేతులను తొలగించాల్సి వచ్చింది. అప్పటి నుండి ఆమె కృత్రిమ చేతి సహాయంతో తన పని చేసుకుంటోంది. కానీ ఆమె



సహజమైన చేయిని పొందాలనుకుంది. కానీ దాత అందుబాటులో లేరు. ఇదిలాఉండగా ఒకరోజు, ఒక రిటైర్డ్ ఆర్మీ అధికారి ఆమెతో పరిచయం ఉన్న వైద్యుడి దగ్గరకు తీసుకెళ్లింది. తన దివంగత భార్య రెండు చేతులను దానం చేయమని కోరాడు. ఈ విషయాన్ని డాక్టర్ మోహిత్ శర్మ ట్వింకిల్ డో, ఆమె భర్త కరణ్ డోగ్రాకు చెప్పారు. ఈ నేపథ్యంలోనే కరణ్, ట్వింకిల్ వైద్యుడిని, రిటైర్డ్ ఆర్మీ అధికారిని కలిశారు. చట్టపరమైన పత్రాలను పూర్తి చేసిన తర్వాత, ఆర్మీ అధికారి 76 ఏళ్ల దివంగత భార్య రెండు చేతులను ట్వింకిల్ డోగ్రాకు అప్పగించారు. దీంతో శస్త్రచికిత్స చేసిన వైద్యులు ట్వింకిల్‌కు రెండు చేతులను జత చేశారు. ట్వింకిల్ తన చేతులను చూసి చాలా సంతోషం వ్యక్తం చేశారు. 12 సంవత్సరాల తర్వాత, ఇప్పుడు అన్నీ పనులు సొంత చేతులతోనే చేస్తానని ట్వింకిల్ నవ్వుతూ చెప్పారు. అయితే, చేయి కోల్పోయిన సంఘటన గుర్తుకు వస్తే, ట్వింకిల్ ముఖంలో విచారం కనిపిస్తుంది. "ఈ సంఘటన జరిగినప్పుడు, నా బిడ్డకు కేవలం 10 నెలల వయస్సు మాత్రమే ఉంది. ఒక తల్లిగా నేను నా బిడ్డకు ఆహారం ఇవ్వలేకపోయాను.దానిని జాగ్రత్తగా చూసుకోలేకపోయాను, కానీ ఇప్పుడు నేను ఈ చేతులతో నా బిడ్డకు ఆహారం పెడతాను" అని ట్వింకిల్ భావోద్వేగానికి లోనయ్యారు. అర్హత సాధించిన ట్వింకిల్, కాస్మెటిక్ హ్యాండ్ ద్వారా తన విద్యను కొనసాగించారు. ఆమె ఎయిమ్స్ రిషికేశ్ నుండి పిహెచ్‌డి డిగ్రీ పూర్తి చేశారు. ట్వింకిల్ అవయవ మార్పిడి ఫరీదాబాద్ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ మోహిత్ శర్మ నాయకత్వంలో జరిగింది. ట్వింకిల్ భర్త కరణ్ డోగ్రా ఒక ప్రైవేట్ కంపెనీలో పనిచేస్తున్నారు. వారి వివాహం జరిగిన రెండు సంవత్సరాల తర్వాత, జనవరి 6, 2012న, ఆమె బట్టలు ఆరేస్తుండగా, హైటెన్షన్ వైర్ తగిలింది. ఆ తర్వాత రెండు చేతులు కోల్పోయి ఆమె వికలాంగురాలైంది. మొదట్లో మీరట్‌లోని ఒక ఆసుపత్రిలో చికిత్స పొందారు.ఆ తరువాత ఆమెకు సఫ్దర్‌జంగ్ ఆసుపత్రిలో చికిత్స ప్రారంభించారు. 20 తర్వాత, ఆమె రెండు చేతులను తొలగించాల్సి వచ్చింది. ఆ సమయంలో చేతి మార్పిడి కోసం దాత కోసం వెతకడం ప్రారంభించారు. చివరికి 12 ఏళ్ల తరువాత దాతలు దొరికారు. ట్వింకిల్ భర్త కరణ్ డోగ్రా తన భార్య చేతి మార్పిడికి సహాయం చేసిన రిటైర్డ్ ఆర్మీ అధికారికి కృతజ్ఞతలు తెలిపారు.

## పరీక్షల సమయంలో పిల్లలకు
# ఈ డేంజరస్ ఫుడ్స్ పెట్టకండి

మనం తీసుకునే ఆహారం మీదనే మన మన ఆలోచనా తీరు, తీసుకునే నిర్ణయాలు అధిక శాతం ఆధారపడి ఉంటాయి. అసలే పరీక్షల సమయం. ఈ కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం తినడం వల్ల మానసికంగా పిల్లలు చురుకుగా ఉంటారు. వారికి మెమరీ పవర్ ను పెంచడంలో కూడా మీరు ఇచ్చే ఆహారం కీలక పాత్రపోషిస్తుంది. పరీక్షల సమయంలో పోషకాలతో కూడిన ఆహారం తినడం వల్ల మంచి ఫలితాలు రావడానికి ఆస్కారం ఉంటుంది. పిల్లలు తీసుకునే ఆహారం కూడా వారి ప్రిపరేషన్ మీద ప్రభావం చూపుతుంది. అందుకే ఇప్పటి నుంచి ఈ విషయాల మీద తల్లులు ఫోకస్ పెట్టగలిగితే వారిలో పరీక్షలకు సంబంధించిన సగం ఒత్తిడిని తగ్గించినట్లే. లేదంటే జీర్ణ సమస్యలు, జ్వరం, ఇన్ఫెక్షన్ల వంటివి పరీక్షల సమయంలో ఇబ్బంది పెడుతుంటాయి. మీ పిల్లల విషయంలో ఇలా జరగకుండా ఉండాలంటే ఇప్పటి నుంచే వారికోసం తగిన డైట్ ను ఎంచుకోండి. అనారోగ్యం కలిగించే జంక్ ఫుడ్ కు వారిని దూరంగా ఉంచండి. మరి ఈ కీలక సమయంలో విద్యార్థులు ఏం తినాలి.. ఏం తినకూడదు అనే విషయాలు తెలుసుకుందాం..

**బ్రేక్ ఫాస్ట్ మరిస్తే మతిమరుపే..**

పిల్లలు ఎంత మారాం చేసినా, తినేందుకు ఇష్టపడకపోయినా బ్రేక్ ఫాస్ట్ విషయంలో మాత్రం పేరెంట్స్ కాస్త కఠినంగా వ్యవహరించక తప్పదు.



ఎందుకంటే రాత్రి 12 గంటల పాటు ఖాళీగా ఉన్న పొట్ట ఉదయం కూడా సరైన ఆహారం అందకపోతే గ్లూకోజ్ స్థాయిలు పడిపోతాయి. అది వారి కాన్సంట్రేషన్ ను దెబ్బతీస్తుంది. వారి ఆలోచనా శక్తి సైతం మందగిస్తుంది.

**ఈ పదార్థాలకు దూరంగా ఉంచండి**

సహజంగానే ఒత్తిడి, ఆందోళన కారణంగా ఫుడ్ క్రేవింగ్స్ కలుగుతాయి. బయటి ఫుడ్ తినేందుకు పిల్లలు ఎక్కువగా ఆసక్తి చూపుతుంటారు. ఇవి కూడా పిల్లలకు పరీక్షల ముందు జీర్ణ సమస్యలను కలిగిస్తాయి. మసాలాలు, నూనెలు, స్వీట్లను తక్కువ మోతాదులో.. వీలైతే అస్సలే ఇవ్వకపోవడం మంచిది.

**కాఫీ, టీలు మాన్పించండి..**

ఏ వయసు వారైనా చదువుకునే వయసులో కాఫీ, టీలకు దూరంగా ఉండాలి. ముఖ్యంగా ఎక్కువ సమయం మేలుకుని చదివే వారు వీటిని తీసుకోవడం చూస్తుంటాం. దీనికి బదులుగా పళ్ల రసాలు, కొబ్బరి నీళ్లను అందించండి. పరీక్షల కాలం ఎండాకాలం ఒకే సారి వస్తుంటాయి. కూల్ డ్రింకులకు దూరంగా ఉంచడం కూడా ఎంతో అవసరం. రోజుకు సరిపడా మంచినీళ్లు తాగితేనే డీహైడ్రేషన్ దరిచేరదు.

ఇవి తినిపించండి అల్పాహారంలో శరీరానికి తక్షణ శక్తినిచ్చే ఇడ్లీ, దోశ, రాగులతో చేసే టిఫిన్లు, ఓట్స్ వంటివి ఇవ్వండి. పాలు, గుడ్లు, పండ్ల ముక్కలను కూడా ఇవ్వడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాదు ప్రొటీన్ కూడా అందుతుంది. లంచ్ లో ఆకుకూరలు, కూరగాయలు, పప్పులతో చేసే కిచిడీని ఇవ్వచ్చు. అన్నం, చపాతీ ఏది తిన్నా కూరల శాతం ఎక్కువ ఉండేలా చూసుకోవాలి. స్నాక్స్ కోసం సీజనల్ గా దొరికే పండ్లను ఇవ్వాలి. ఇక టీనేజ్ పిల్లలైతే నువ్వులు, బెల్లం, డ్రై ఫ్రూట్స్ తో చేసే స్నాక్స్ ఏవైనా ఇవ్వచ్చు.

## మిక్సడ్ వెజిటేబుల్ పకోడీ..
# టేస్ట్ వేరే లెవల్..

మిక్సడ్ వెజిటేబుల్స్‌తో చేసే ఈ పకోడీ చాలా రుచిగా ఉంటుంది. కూరగాయలు ఉంటాయి కాబట్టి వీటిని తినడం వల్ల ఆరోగ్యానికి కూడా మంచిదే. వెజిటేబుల్స్ అంటే ఇష్టం లేని పిల్లలకు ఇలా చేసి పెట్టవచ్చు. దీని వల్ల పోషకాలు కూడా అందుతాయి. అయితే ఆయిల్ ఎక్కువగా పీల్చకుండా చూసుకోండి.. పకోడీలకు ఎంతో మంది ఫ్యాన్స్ ఉన్నారు. సాయంత్రం అయ్యిందంటే స్నాక్స్ రూపంలో పకోడీలు కడుపులోకి వెళ్తూ ఉంటాయి. పకోడీల్లో చాల రకాలు



చూశాము. కానీ అన్ని కూరగాయలు కలిపి చేసే పకోడీ ఎప్పుడైనా మీరు రుచి చూశారా.. ఇది చాలా రుచిగా ఉండటమే కాకుండా ఎంతో అన్ని కూరగాయలు తిన్నట్టు ఉంటుంది. మీ పిల్లలు కూడా ఇష్టపడతారు. మరి మిక్సడ్ వెజిటేబుల్ పకోడీ ఎలా తయారు చేస్తారు. కావాల్సిన పదార్థాలు ఏంటో ఇప్పుడు చూద్దాం. చాలా తక్కువ సమయంలో ఈ పకోడీ తయారు చేసుకోవచ్చు. ఎప్పుడైనా కూరగాయలు ఉన్నప్పుడు ఇలా పకోడీ చేసుకోవచ్చు.

**మిక్సడ్ వెజిటేబుల్ పకోడీకి కావాల్సిన పదార్థాలు:**

క్యాప్సికం, క్యారెట్, క్యాబేజీ, ఉల్లిపాయ, పచ్చి మిర్చి, పాలకూర, అల్లం ముక్కలు, గరం మసాలా, వాము, జీలకర్ర, కొత్తిమీర, కారం, పసుపు, ఉప్పు, శనగ పిండి, బియ్యం పిండి, ఆయిల్.

**మిక్సడ్ వెజిటేబుల్ పకోడీ తయారీ విధానం:**

ముందుగా అన్నీ కలిపేందుకు వీలుగా ఉండే ఓ గిన్నె తీసుకోండి. ఇందులో శనగ పిండి, బియ్యం పిండి, సాల్ట్ కొద్దిగా వేసి కలకండి. ఆ తర్వాత ఇందులో సన్నగా తరిగి పెట్టిన క్యాప్సికం, క్యారెట్, క్యాబేజీ, ఉల్లిపాయ, పచ్చి మిర్చి, పాలకూర, అల్లం ముక్కలు, గరం మసాలా, కారం, పసుపు, జీలకర్ర, కొద్దిగా వాము, కొత్తిమీర వేసి వాటర్ సరిపడా వేసి బాగా మిక్స్ చేసుకోవాలి. ఇప్పుడు స్టవ్ మీద డీప్ ఫ్రైకి సరిపడా ఆయిల్ పెట్టాలి.

**ఈ ఆకుకూర వారంలో ఒక్కసారి తిన్నా.. రోగాలే రావు!**

ఆయిల్ వేడెక్కగానే ముందుగా కలుపుకున్న మిశ్రమాన్ని పకోడీల మాదిరిగా వేసుకోవాలి. రెండు వైపులా ఎర్రగా వేయించుకున్నాక టిష్యూ పేపర్‌లోకి తీసుకోవాలి. ఎక్స్‌ట్రా ఉన్న ఆయిల్ టిష్యూ పేపర్ పీల్చుకుంటుంది. అంతే ఎంతో రుచిగా, క్రిస్పీగా ఉండే మిక్సడ్ వెజిటేబుల్ పకోడీ సిద్ధం. దీన్ని పుదీనా చట్నీ, టమాటా సాస్ లేదా నేరుగా తిన్నా ఎంతో రుచిగా ఉంటాయి.

# వరిలో ముందస్తు ఈత... అయోమయంలో అన్నదాతలు





**కోదాడ,ఫిబ్రవరి 10 (నినాదం న్యూస్):** భూమి తల్లిని నమ్ముకుని చెమట చుక్కలను నీటి బిందువులుగా మార్చి వరిని సాగు చేస్తు న్న రైతులకు ప్రతి కారుకు ఏదో ఒక కోలుకో లేని దెబ్బ తగులుతూనే ఉన్నది. గత సీజన్లో సాగునీరు లేక సరైన సమయంలోవరి నాటలేని రైతు తదుపరి వానలు సమృద్ధిగా కురవడంతో లేటుగానైనా పంటను దక్కించుకున్నాడు. దీంతో ఫలితం ఆశించినంత రాలేదు. ఈ యాసంగిలోనైనా మంచి ఫలితాన్ని పొందాలన్న కాంక్షతో దేనికి వెరవక, పెట్టుబడి కూడా లెక్క చేయక వరి నాటాడు. అయితే ఈసారి మాత్రం రైతు భిన్నమైన పరిస్థితిని చూస్తున్నాడు. అసలు ఏం జరుగుతున్నదో తెలుసుకోలేని అయోమయ పరిస్థితిలో అన్నదాత కొట్టుమిట్టాడుతున్నా డు. అటు పొలం వద్దకు వెళ్లి ఏం చేయాలో తెలియక, ఇటు ఎవరిని అడిగి సలహాలు తీసు కోవాలో అర్థం కాక సతమతమవుతున్నాడు.

**40 రోజులకే వరి కంకులు..**

ఈ సారైనా ముందస్తు పంటను సాగు చేయాలని ఉద్దేశంతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రైతులు విత్తనాలు కొనుగోలు చేసి నవంబర్, డిసెంబర్ చివరిలో నేరుగా వెదజల్లడం, నారు పోసి నాట్లేశారు. అయితే రైతులు సాగుచేసిన వరి పొలంలో కలుపు మందు పిచికారి చేయడం, తీయించడం వంటి పనులు పూర్తి చేసి మొదటి సారి యూరియా వేశారు. కానీ, వరి పొలాలు జానెడు ఎత్తు పెరిగిన తర్వాత 40 రోజుల వ్యవధిలోనే పొట్ట దశకు చేరి.. కొందరు రైతుల పొలాల్లో తల్లి కర్రలకు వెన్నులు రాగా, మరి కొంతమంది రైతుల పొలాల్లో పూర్తిస్థాయిలో కంకులు వస్తున్నాయి. ఇది ఒకరిద్దరి పొలాల్లో అనుకుంటే పొరపాటు సుమారు ఐదు నుంచి పదివేల ఎకరాల్లో ఇటువంటి పరిస్థితి నెలకొన్నది.

**చలి తీవ్రత, ముదురు నారే కారణమా?**

వ్యవసాయ నిపుణులు పంటలను పరిశీలిం చినప్పుడు చలి తీవ్రత ఎక్కువగా ఉండటం, ముదురు నారును నాటడం కూడా ఓ కారణం కావచ్చని రైతులకు చెప్పారు. అయితే కొందరు రైతులు మాత్రం తమతోపాటు సాగుచేసిన ఇతర రైతుల పొలాలు బాగానే ఉన్నాయని,మా పొలాల్లో మాత్రమే ఇలా ఎందుకు జరిగిందని ప్రశ్నిస్తున్నారు. అందుకు నిపుణులు పలు రకాల కారణాలు చెబుతున్నారని వారు వాపోతున్నారు.

**విత్తనాల ప్రభావమేనా?**

కొందరు రైతులు మాత్రం విత్తనాల ప్రభావం వల్లే ఈ పరిస్థితి ఏర్పడిందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ముందుగా గరిడేపల్లి మండలంలోని గడ్డిపల్లి గ్రామంలో 9 విత్తన తయారీ కేంద్రాలుండగా.. అక్కడి నుంచి వేల ఎకరాలకు రైతులు విత్తనాలు కొనుగోలు చేసి తీసుకెళ్లారు. అవి నాటిన రైతులలో అదే గ్రామం నుంచి ఓ సీడ్స్ షాపులో కొనుగోలు చేసిన విత్త నాల వల్లే తమ పొలం ముందుగా ఈతకు వచ్చిందని ఓ రైతు తీసిన వీడియో వాట్సాప్ లో చక్కర్లు కొట్టింది. తదుపరి మరి కొంతమంది రైతుల పొలాలు ఇలానే ఉన్నాయనే విషయం బయటకు వచ్చింది. వారం రోజుల వ్యవధిలోనే కేవలం గడ్డిపల్లివే కాకుండా పలు దుకాణాల్లో కొనుగోలు చేసిన వివిధ కంపెనీలకు చెందిన విత్తనాలు సైతం ఇలానే ముందస్తు కంకులు వేస్తున్నాయని విషయం బయటికి తెలిసింది.

**పంట పొలాలను శాస్త్రవేత్తలు పరిశీలన...**

నలభై రోజులకే వరిలో కంకులు వస్తుండ టంతో రైతులకు ఏం చేయాలో అర్థం కాక అటు గడ్డిపల్లి, కంపాసాగర్ కేవీకేలకు చెందిన శాస్త్రవేత్తలకు దృష్టికి తీసుకెళ్తే.. వారు పరిశీలించారు.కోదాడ మండల పరిధిలోని కూచిపూడి , రెడ్ల కుంట గ్రామాలలో వరిలో త్వరగా పిలకలు వస్తున్నాయి అనే సమాచారం మేరకు కంప సాగర్ పరిశోధన కేంద్రం నుండి శాస్త్రవేత్తలు శ్రీధర్, సంధ్యారాణి పరిపొలాలను కోదాడ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎల్లయ్య, మండల వ్యవసాయ అధికారి పాలెం రజనీ తో పాటు కలిసి పరిశీలించారు.యాసంగి లో వరిలో తల్లి కర్ర ముందుగా ఈనడానికి గల కారణాలు ... తెలుసుకున్నారు.నాటు వేసిన 40 నుంచి 45 మధ్యలో తల్లి మరియు పిల్ల కర్రలు ఈనే అవకాశం ఉందని తెలియజేశారు. డిసెంబర్ మొదటి వారంలో నారుమడి వేసుకోవాలని, నారు 20 నుండి 25 రోజుల నారును నాటు వేసుకోవాలని, తల్లి కర్ర ఈనటం గమనించినప్పుడు బూస్టర్ డోస్ గా ఎకరానికి 35 కిలోల యూరియా వేసుకోవాలన్నారు.

**అసలు కారణం తేల్చాలి..**

వాస్తవాలను పక్కకు పెట్టి ఎవరికి వారు నష్ట శాతాన్ని తగ్గించుకునేందుకు తమ అభిప్రా యాలు చెబుతున్నారని దీంతో యూరియా, పొటాష్ వంటివి అవసరానికి మించి వేసి మరింత ఆర్థిక భారాన్ని మోయాల్సివస్తుంద ని పలువురు రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. దీనిని ఎరువుల దుకాణదారులు తమకు అనుకూలంగా మల్చుకొని వ్యాపారా న్ని సజావుగా సాగించుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం నుంచి నిపుణుల బృందాన్ని పిలిపించి ఈ పరి స్థితికి అసలు కారణాలేంటో తెలుసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. ఈ పరిస్థితికి కారణం వరిని ముందస్తుగా నాటడమా? వా తావరణ ప్రభావమా? విత్తనాల సమస్యనా అనే విషయాలను నిగ్గు తేల్చి భవిష్యత్తులో రైతులకు ఇటువంటి అన్యాయం జరగకుండా చూడాలని వాపోతున్నారు.

# అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళపై కేసు

**చౌటుప్పల్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** అక్రమంగా మద్యం అమ్ముతున్న మహిళపై కేసు నమోదు చేసినట్లు సీఐ మన్మధకుమార్ తెలిపారు. చౌటుప్పల్ మండలం అంకిరెడ్డిగూడెం గ్రామంలో రాపోలు పెద్దలమ్మ మద్యాన్ని అక్రమంగా , అధిక ధరలకు అమ్ముతున్నట్లు ఫిర్యాదు రావడంతో పోలీసులు మహిళా సిబ్బందిలో వెళ్లి పెద్దలమ్మ వద్ద నుండి ఆరు లీటర్ల మద్యం ,క్వాటర్ సీసాలు స్వాదీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# ఇసుక క్వారీల్లో అధికారుల తనిఖీలు

**మహాదేవపూర్ ఫిబ్రవరి 11, (నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలంలో నిర్వహిస్తున్న ఇసుక క్వారీలలో అధికారులు తనిఖీలు నిర్వహించారు. అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, భూపాలపల్లి కాటారం డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి లు మూడు బృందాలుగా ఏర్పడి మండలంలోని ఇసుక క్వారీలలో పర్యటించి తనిఖీలు నిర్వహించారు. క్వారీలలో లోడింగ్ పాయింట్ వద్దకు వెళ్లి



డ్రైవర్లను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎక్స్ట్రా బకెట్, అధిక లోడ్ పై ఆరా తీసినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం నిబంధనలకు లోబడి క్వారీలను నిర్వహించాలన్నారు.

# ఆంధ్ర సరిహద్దుల్లో
# కోళ్ల లారీల ముమ్మర తనిఖీలు



**కోదాడ ఫిబ్రవరి 11,(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ లో ఉభయ గోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తుంది. రెండు జిల్లాల పరిధిలో భారీగా కోళ్లు మృతి చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో అప్రమతమైన తెలంగాణ ప్రభుత్వం ఏపీ నుంచి వచ్చే కోళ్ల లారీలను అడ్డుకోవాలని అధికారులను ఆదేశించింది.దీంతో రాష్ట్ర సరిహద్దుల్లోనే కోళ్ల వ్యాన్ లను నిలిపివేస్తున్నారు. ఇందులో భాగంగా సూర్యాపేట జిల్లా కోదాడ రాంపురం క్రాస్ రోడ్ వద్ద ఆంధ్ర సరిహద్దు లో చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. మంగళవారం ఉదయం ఏపీ నుంచి వచ్చిన ప్రతి లారీలను అడ్డుకొని పోలీసు, పశువుల అధికారి శ్రీనివాస్, చిరంజీవి,తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నారు.

## నిబంధనలు తూచ్
## -రాత్రి 10 దాటిన మద్యం దుకాణం ఓపెన్..



**మంచిర్యాల ప్రతినిధి, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా శ్రీరాంపూర్ లో ని ఓ మద్యం దుకాణం నిర్వాహకులు ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ఉదయం 10 గంటల నుండి రాత్రి 10 గంటల వరకు మాత్రమే మద్యం విక్రయాలు చేపట్టాలి. మద్యం దుకాణం నిర్వాహకులు నిర్దేశించిన వేళలను పట్టించుకోకుండా సోమవారం రాత్రి 10 గంటల తర్వాత మద్యం దుకాణం తెరిచి జోరుగా విక్రయాలు చేస్తున్న దృశ్యాన్ని నినాదం కెమెరాలో బంధించింది. నిబంధనలు పాటించని దుకాణాలపై అధికారులు కొరడా ఝుళిపించాల్సి ఉన్న అలాంటి దాఖలాలు లేవు. జాతీయ రహదారికి ఆనుకొని ఉన్న మద్యం దుకాణం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ కూత వేటు దూరంలో ఉన్న పోలీసులు మాత్రం చూసి చూడనట్టు వ్యవహరించడం తో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎక్సైజ్, పోలీసు అధికారులు రాత్రి 10 గంటల తర్వాత విక్రయాలు జరిపే మద్యం దుకాణాలపై చర్యలు తీసుకోవాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

## పూర్వ విద్యార్థుల సంఘం సేవలు మరువలేనివి
### -నారాయణ కళాశాల ఏజీఎం ఎంపీ షకీల్



**సూర్యాపేట ప్రతినిధి ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్) :** పూర్వ విద్యార్థుల సంఘం సేవలు మరువలేనివని సూర్యాపేట నారాయణ కళాశాల ఏజీఎం ఎండి .షకిల్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రం లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థుల సంఘం అధ్యక్షుడు కర్నాటి కిషన్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు మధ్యాహ్న భోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని తెలిపారు. తాను పూర్వ విద్యార్థి గా కళాశాల మధ్యాహ్న భోజన పథకానికి ఆర్థిక సాయం అందించడం సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరియన్ శ్రీనివాస్ , ఎన్ సి సి కోఆర్డినేటర్ వడ్డానం శ్రీనివాస్, అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపునకు
## కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలి

**చౌటుప్పల్, ఫిబ్రవరి 11 (నినాదంన్యూస్):** రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కార్యకర్తలు సైనికుల్లా పనిచేయాలని మాజీ జడ్పీటీసీ చిలుకూరి ప్రభాకర్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దగోని మౌనిక రమేష్ గౌడ్ అన్నారు. మంగళవారం మండల నాయకుల సమావేశం లక్కారంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎన్ఎస్యుఐ మండల నాయకులు పోతగాని శివ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కాంగ్రెస్కు ఓటు వేసే విధంగా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఇంద్ర సేన రెడ్డి ,మండల అధ్యక్షులు బోయ దేవేందర్ ,మునిసిపల్ నాయకులు మొగుదాల రమేష్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాచకొండ భార్గవ్, యువజన కాంగ్రెస్ మునుగోడు నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి కంచర కుంట్ల రామ్ రెడ్డి , నాయకులు పోతగాని శివ గౌడ్,యానాల్ నరేందర్ రెడ్డి,దాకోజ్ అజయ్,కానుక మధు, పున్న శివ ముజాహిద్, శ్రీధర్,గోపి, ప్రశాంత్,శ్రీకాంత్, శ్రీశాంత్, హరి ప్రసాద్ పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రయోజనాలకు వ్యతిరేకంగా కేంద్ర బడ్జెట్

## -కేంద్ర బడ్జెట్ శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకం
## -కేంద్ర బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుంది
## -సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ, కేంద్రకమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు



**చౌటుప్పల్, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కేంద్ర బడ్జెట్ రాష్ట్ర ప్రయోజనాలకు, శ్రామిక, అణగారిన వర్గాలకు వ్యతిరేకంగా ఉందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ విమర్శించారు. మంగళవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆయన ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములుతో కలిసి విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను సీపీఐ(ఎం) తీవ్రంగా వ్యతిరేకిస్తుందన్నారు. బడ్జెట్‌ను పూర్తిగా సవరించి తగినటువంటి పద్ధతుల్లో నిధులు కేటాయింపులు చేసేటట్టుగా పార్లమెంట్‌లో సవరణ జరపాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. 50 లక్షల 65వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో 12 లక్షల కోట్ల రూపాయలు వడ్డీకే పోతుందన్నారు. కార్పొరేట్ సంస్థలకు, పెట్టుబడిదారులకు రాయితీలు ఇచ్చేందుకు దాదాపు ఆరు నుండి ఏడు లక్షల కోట్ల రూపాయలు వారికే ధారాదత్తం చేసే విధంగా ఈ బడ్జెట్ ఉందని విమర్శించారు. శ్రామిక ప్రజల కోసం నిర్దిష్టమైన ప్రతిపాదన లేదన్నారు. దేశవ్యాప్తంగా 30 కోట్లకుపైగా ఉన్న గ్రామీణ ఉపాధి కూలీల కోసం కేవలం 85వేల కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. కూలీలకు వ్యతిరేకంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. వ్యవసాయరంగానికి పదివేల కోట్లను తగ్గించారని ఆవేదన వ్యక్తంచేశారు. వ్యవసాయరంగాన్ని కార్పొరేట్ చేతుల్లో పెట్టి రైతులను కూలీలుగా మార్చే కుట్రకు మోడి సర్కార్ పూనుకుందని విమర్శించారు. వ్యవసాయరంగాన్ని మోడి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టివేస్తుందన్నారు. ఏడుశాతం ఉన్న గిరిజనులకు కేవలం రెండు శాతం నిధులు కేటాయించడమేమిటని ప్రశ్నించారు. దేశంలో 50శాతానికి పైగా జనాభా ఉన్న బీసీలకు బడ్జెట్‌లో సరైన కేటాయింపులు లేవన్నారు. నల్ల చట్టాలకు అనుకూలంగా ఈ బడ్జెట్ ఉందన్నారు. దేశంలో 14 నుండి 15 శాతం ఉన్న మైనార్టీల జనాభా సంక్షేమానికి కేవలం మూడున్నర వేల కోట్లు మాత్రమే కేటాయింపు చేశారని తెలిపారు. రైతులకు ఇస్తున్న ఎరువుల సబ్సిడీని గతం కంటే 11 వేల కోట్లను తగ్గించిందన్నారు. రాష్ట్రంలో పదివేల చిన్నచిన్న పరిశ్రమలు మూతపడి ఉన్నాయన్నారు. వాటికి నిధులు కేటాయించి, కార్మికులకు పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన కులగణనపై భిన్నాభిప్రాయాలు ఉన్నాయన్నారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన లెక్కలు ప్రకటించినప్పటికీ వాటిల్లో 22 లక్షల బీసీ జనాభా తగ్గించి చూపించారని, ఆధిపత్య కులాలకు సంబంధించి జనాభా గతం కంటే పెరిగినట్టుగా చూపించారని, దీని వల్ల రిజర్వేషన్ల సమస్య తగ్గుతుందన్నారు. ఇతరుల సౌకర్యాల విషయాలు తగ్గుతాయని ఆందోళనలు జరుగుతున్నాయని తెలిపారు. 42శాతం బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో అమలుకు చర్యలు తీసుకుంటామని చెబుతున్నారని పేర్కొన్నారు. 42శాతం రిజర్వేషన్లు అమలుచేయడానికి శాసనసభలో మొదటగా బిల్లు పెట్టాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సీపీఐ(ఎం) డిమాండ్ చేస్తుందన్నారు. చిలుకూరు దేవాలయంలో కొన్ని మతోన్మాద సంస్థలు రామరాజ్యం పేరు ద్వారా ఆ పూజారిపై దాడి చేసి అవమానించి దౌర్జన్యానికి పాల్పడిన ఘటన జరిగిందని తెలిపారు. రంగరాజన్ ఒక ఉన్నతమైన విద్యను అభ్యసించినటువంటి లౌకిక భావాలు కలిగిన పూజారి అన్నారు. రాజ్యాంగానికి అనుగుణంగా వ్యవహరించిన పూజారి అని తెలిపారు. దళితులు దేవాలయానికి ప్రవేశానికి ప్రయత్నం చేసిన వ్యక్తి అని చెప్పారు. కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ పేదలకు పూర్తిగా వ్యతిరేక బడ్జెట్ అని విమర్శించారు. మోడి అధికారంలోకి వచ్చాక సంవత్సరానికి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి మోసం చేశారన్నారు. ఈ బడ్జెట్‌లో నిరుద్యోగులకు ఉద్యోగాల ప్రస్తావనే చేయలేదన్నారు. అమెరికాలోని ట్రంప్ పాలనలో ఆ దేశంలోని భారతీయులకు అవమానాలు, అన్యాయాలు జరుగుతుంటే పార్లమెంట్‌లో ప్రధాని మోడి ఒక్క మాటా మాట్లాడకపోవడం విచారకరమన్నారు. మతోన్మాద కార్యక్రమాలకు మోడి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారనే తప్ప ప్రజలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఈ విలేకర్ల సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎమ్‌డి.జహంగీర్, రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, పైళ్ల ఆశయ్య ఉన్నారు.

# బావిలో దూకి వ్యక్తి ఆత్మహత్య

## కుటుంబ కలహాలే మృతికి కారణమా...?



**భూపాలపల్లి, ఫిబ్రవరి 11 (నినాదం న్యూస్):** కుటుంబ కలహాలతో మానసిక ఒత్తిడికి గురై బావిలో దూకి ఓ వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన చిట్యాల మండలం వెలిశాలలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం చిట్యాల మండలం కైలాపూర్ గ్రామానికి చెందిన చింతల రవి(48), టేకుమట్ల మండలం రామకృష్ణాపూర్(వి)గ్రామానికి చెందిన సునితను వివాహం చేసుకున్నాడు. 15 ఏళ్ల నుంచి వెలిశాలలో బజ్జీల బండి నడుపుకుంటూ ఇల్లు కట్టుకొని నివసిస్తున్నాడు. ఈ మధ్యకాలంలో ఇరువురు భార్యాభర్తల మధ్య కాలంలో తరచూ గొడవలు జరుగుతూ, అట్టి గొడవల పంచాయతీ పోలీస్ స్టేషన్ వరకు చేరింది. ఈ క్రమంలో భార్య పుట్టింటికి వెళ్ళగా మనస్థాపన గురైన రవి ఈనెల 8వ తేదీ నుండి కనిపించకుండా వెళ్ళాడు. వెలిశాల గ్రామ శివారులోని ఓ వ్యవసాయ బావిలో శవం ఉన్నట్లు స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. సదరు సమాచారాన్ని తెలుసుకున్న పోలీసులు వ్యవసాయ భావి వద్దకు చేరుకొని బావిలో నుండి మృతదేహాన్ని వెలికి తీసి రవిగా గుర్తించారు. అనంతరం రవి మృతదేహానికి పంచనామ నిర్వహించి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. ఇదిలా ఉండగా రవి తల్లి రాజేశ్వరి తన కుమారుని మృతి పై అనుమానాలను వ్యక్తం చేస్తూ ఫిర్యాదు ఇవ్వడం గమనార్హం.

# కోళ్లకు కొక్కెర వ్యాధి

## -వెటర్నరీ డాక్టర్ రాజబాబు



**మహాదేవపూర్ ఫిబ్రవరి 11, ( నినాదం న్యూస్):** జిల్లాలోని పౌల్ట్రీ ఫారాల్లో వైరస్ కారణంగా ఊహించని రీతిలో లక్షలాది బ్రాయిలర్ మరియు లేయర్ కోళ్లు మరణిస్తున్నాయని ఈ వ్యాధి మనుషులకు కూడా సోకే అవకాశం ఉండడం తో ప్రభుత్వ ఆదేశాల మేరకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కోళ్ల ఫామ్లు లోని కోళ్లను పరిశీలించినట్లు వెటర్నరీ డాక్టర్ రాజబాబు తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో కోళ్లు ప్రాథమికంగా మిక్స్ వైరస్ ఆర్ డి ( కొక్కెర రోగం ) ప్రభావంతో మృత్యువాత పడుతున్నాయని తమ దృష్టికి రావడంతో వెంటనే కోళ్ల ఫారాలలో పరీక్షలు నిర్వహించమని ఆయన తెలిపారు. అలాగే సరిహద్దు జిల్లాలో ఉధృతంగా వ్యాప్తి చెందుతున్న ఈ వైరస్ ను నివారించడం బ్రాయిలర్ ఫారాల రైతులను చైతన్యవంతం చేసే చర్యల్లో భాగంగా మండలంలోని కోళ్ల ఫారాల రైతుల కు పలు సూచనలు చేశారు. వ్యాధిని నివారించేందుకు పశు వైద్య శాఖ డాక్టర్9121213145, వెటర్నరీ అసిస్టెంట్ 9441558754, వెటర్నరీ జేవీవో అన్నారం 9441596628 ఫోన్ నెంబర్లకు ఫోన్ చేయవచ్చని ఆయన అన్నారు.

# రేణుక ఎల్లమ్మ బోనాల పండుగకు హాజరైన మోకుదెబ్బ రమేష్ గౌడ్



**నర్సంపేట, ఫిబ్రవరి 11(నినాదం ):** నర్సంపేట మండలం ద్వారక పేట, సర్వాపురం గౌడ సంఘం ఆధ్వర్యంలో రేణుక ఎల్లమ్మ బోనాల పండుగ మంగళవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమం సందర్భంగా రేణుక ఎల్లమ్మ ఆలయంలో గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై గౌడ సంఘం కమిటీ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.మొదట ద్వారక పేట, సర్వాపురం గ్రామాల్లోని గౌడ కులస్తులు, బంధువులతో కలిసి పెద్ద ఎత్తున బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్లతో సర్వాపురం లోని రేణుక ఎల్లమ్మ ఆలయానికి తరలి రావడం జరిగింది. అనంతరం బోనాలను గౌడ కులస్తుల ఆరాధ్య దేవత ఐన రేణుక ఎల్లమ్మకు ఆపదల నుంచి కాపాడమని, ఒడి బియ్యం, వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా మోకుదెబ్బ రమేష్ గౌడ్ మాట్లాడుతూ రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు గౌడ కులస్తులకు ఉండాలన్నారు.వృత్తి నిర్వహించుకునే క్రమంలో గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా రేణుక ఎల్లమ్మ ఆశీస్సులు లతో పాటు కాపాడాలని కోరుకున్నట్లు రమేష్ గౌడ్ తెలిపారు. అలాగే నర్సంపేట ఆబకారి శాఖ సీఐ ఆర్. నరేష్ రెడ్డి రేణుక ఎల్లమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి శీలం వీరన్న గౌడ్, డివిజన్ అధ్యక్షులు కందుల శ్రీనివాస్ గౌడ్, దుగ్గొండి మండల అధ్యక్షులు తడుక కొమురయ్య గౌడ్, మల్లంపల్లి గౌడ సంఘం అధ్యక్షులు గుండెబోయిన రమేష్ గౌడ్,సర్వాపురం, ద్వారకపేట గౌడ సంఘం కమిటీ సభ్యులు కందుకూరి వెంకటేశ్వర్లు గౌడ్, బూర్గు సాయి గౌడ్, బూర్గు చరణ్ గౌడ్, సట్ల సురేష్ గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్, బూర్గు కట్టన్న గౌడ్, గోపగాని రాజు గౌడ్, మండ రవి గౌడ్, మేరుగు రమేష్ గౌడ్, బూర్గు సాంబయ్య గౌడ్, కందుకూరి ఎల్లా గౌడ్, మేరుగు కుమారస్వామి గౌడ్, బూర్గు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీపీసీలో స్థానిక యువతకు ఉద్యోగాలు కల్పించాలి : ఎంపీ గడ్డం వంశీ

**ఢిల్లీ, ఫిబ్రవరి 11(నినాదం న్యూస్) :** కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలు కేవలం గిరిజనులపై చేసిన మోసం మాత్రమే అని నిజమైన అభివృద్ధి కాదు అన్నారు పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. నేను స్థిరత్వానికి పెద్ద మద్దతుదారుడిని అయినప్పటికీ, అభివృద్ధి పథంలో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. మంగళవారం నాడు పార్లమెంట్ లో ఎంపీ మాట్లాడుతూ నా జిల్లాలో పెద్దపల్లి, రామగుండం ప్రాంతంలోని ఎన్టీపీసీ విస్తరణలో కొత్త విద్యుత్ ప్లాంట్లకు సంబంధించి స్థానికంగా నష్ట పోతున్న వారికి మినహాయింపు వర్తింపజేయకపోవడమే భారీ విద్యుత్ నష్టాలను కలిగిస్తుందని అన్నారు. పెద్దపల్లి మరియు రామగుండం ప్రాంతాల్లో స్థానికుల కు ఉద్యోగావకాశాలు కల్పించబడాలని, ఉద్యోగ కల్పనతో నిరుద్యోగం పోవడమే కాకుండా ఈ ప్రాంతంలోని స్థానికులకు మెరుగైన మౌళిక వసతులు చేకూరుతాయన్నారు, స్థానిక యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని గట్టి డిమాండ్ చేస్తున్నానన్నారు. భూమి కోల్పోయిన వారికి ఆర్‌ఎస్‌ఆర్ ప్యాకేజీ కింద ఏదో విధంగా సహాయం అందించాలని ప్రశ్నించారు, ఎన్టీపీసీ విస్తరణ కారణంగా రామగుండం లోని మాతంగి కాలని తీవ్రంగా నష్టపోతున్నారని వారికి ఏదైనా మార్గం చూపి కొత్త విస్తరణలో ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని పార్లమెంట్లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ తన గళం విప్పారు.